దొర్కని దొంగ

—పి.వి.బి. శ్రీరామమూర్తి

అప్పటికి రెండు గంటల నుండి ఆ లైన్లోకి ఏ బస్సూ రాకపోవడంతో రెండు బస్సుల జనం బస్సు కోసం ఎదురు చూస్తూ పడిగాపులు పడు తున్నారు.

ఇంతలో ఓ సెమీలగ్జరీ బస్సు ఆ లైన్లోకి వచ్చి ఆగింది. రాగానే ఒకరిని తోసుకొని ఒకరు బస్సులోనికి ఎక్కు తున్నారు. కొందరు గ్లాసులు తప్పించి కిటికీల్లోంచి తువ్వాళ్లో, రుమాళ్లో పెట్టుకుంటున్నారు.

ఇంతమందిని చూసిన కొత్త కండక్టరు గుండె గుభిల్లుమంది. ఇంకా చాలా జనం వుండగానే బస్సుని స్టార్ట్ చేయమని చెప్పాడు డ్రైవర్‌ని. బస్సు పోతోంది. ఎక్స్ ప్రెస్ కావటాన బస్సు ఆపకుండా టికెట్ కొడుతున్నాడు. పావుగంటలో టికెట్ బుకింగ్ అయిపోయింది. ఎస్.ఆర్. పూర్తి చేసుకుందామని పాసింజర్లని కౌంట్ చేసు కోబోతే ఓ టికెట్ దొరకడం లేదు. 'టికెట్...టికెట్... ఇంకా ఎవరు టికెట్ తీసుకోవాలి?' అరుస్తున్నాడు. ఎవరూ పలకలేదు. పేరు పేరున పిలిచినట్లు ఒక్కో మనిషిని ఎంక్వయిరీ చేస్తే సీటులో కుమకుతీస్తోన్న ఓ ముసలాడు టికెట్ తీయలేదని తేలింది. కండక్టరు స్ట్రు మన్నాడు. 'సీకట్లు లేసినాను. కట్లు పడి పోయినాయి బాబూ! ఇదిగో తీసుకోండి. 'ఇయూనారం'కి టిక్కెట్ కొ ట్టండి' అని జాలి తీశాడు. జాలి తేలికగా వుంది. 'ఓర్నాయినో, ఇందల సామ్ము కానరానేదు దేవుడోయ్. ఓరి బాబోయ్. అయిదు వేలు రూపాయిలు దేవుడోయ్' అని గోల చేశాడు. కండక్టరు అరుస్తున్నాడు. పిచ్చి వేషాలెయ్యొద్దన్నాడు. ఎవరూ ఆ ముసలాడి మాటలు నమ్మడం లేదు. కానీ ఆ ముసలాని వెనుక నున్న ఒకాయన మాత్రం కండక్టరుతో అన్నాడు, 'మాడండి, ముసలాడి దగ్గర, డబ్బు నిజంగా పోయినట్లే వుంది. లేకపోతే అంతలాగా ఎందుకు ఏడుస్తాడు? బస్సాపి అందర్నీ చెక్ చేయండి. సరిపోతుంది' అన్నాడు. 'సరే అంటే సరే' అన్నారు. బస్సులో కండక్టరూ, డ్రైవరూ అందరి జేబులూ తనిఖీ చేశారు. ఎవరి దగ్గరా అంత డబ్బు లేదసలు.. ఎవరయితే అందర్నీ తనిఖీ చేయిస్తే బాగుంటుందని సంహా ఇచ్చాలో అతన్ని తనిఖీ చేయడానికి కండక్టరూ, డ్రైవరూ వెనుకాడారు. అతను చాలా హుందాగా వున్నాడు. చూసేందుకు పెద్ద ఆఫీసరులా వున్నాడు. చేతి వేళ్లకు రెండు వుంగరాలున్నాయి. చేతిలో ఎ.ఐ.పి. కేంపు సూట్‌కేసుంది. అందుకే అతన్ని తనిఖీ చేయలేక 'ఒట్టిదే సార్! వీడి దగ్గరంత డబ్బెక్కడుంది? టిక్కెట్ డబ్బుల్లేక అలా నాటకమాడుతున్నాడు' అన్నారు. కానీ ఆ పెద్ద మనిషి 'నా సూట్ కేసు కూడా చూడండి' అని కండక్టరు వద్దంటున్నా అతని సూట్‌కేసు తెరిచి చూపెట్టాడు. అతని చేతిలో కేష్ బాగ్ తెరిచి చూపెట్టాడు. అందరూ ముసిలాడు అబద్ధం ఆడుతున్నాడని తిడితే ముసిలాడు కంటికీ మంటికీ ఏకధారగా ఏడుస్తున్నాడు. ఆ పెద్దాయన కనికరించి ముసలాడికి టిక్కెట్ కొని ఇచ్చాడు. రామభద్ర పురంలో దిగిపోయాడు ఆ పెద్ద మనిషి. జేబులో పర్సు తృప్తిగా తడవుకున్నాడు.

◆

కొంతమంది భర్తలు!!?

కొంత మంది భర్తలు
కోపానికి ప్రతినిధులు
దుర్వాసుడి వారసులు
తాము చెప్పిందే వేదమని
శాసించే హిట్లర్లు

కొంతమంది భర్తలు
కలియుగ రావణాసురులు
కట్నాలకు, స్కూటర్లకు
భార్యల్ని వేధిస్తారు

కొంతమంది భర్తలు
అనుమానపు జడివానలు
సిగరెట్లకిచ్చిన విలువ
తాళికట్టిన భార్యకివ్వరు
అగ్నిసాక్షిగా పెళ్ళాడుతారు
అగ్నిలోకే తోసేస్తారు

కొంతమంది భర్తలు
సంస్కార హీనులు
నీవే ప్రాణ మంటారు
నీవు లేనిదే బ్రతకమంటారు
కూరలో వుప్పెక్కువయితే
ప్లేట్లను ఎసిరేస్తారు

కొంతమంది భర్తలు
డాబుసరికే పరిమితులు
సోకులకీ, సిగరెట్లకీ, త్రాగుడికీ
అంకితులు
రోగమొస్తే భార్యకు మందైనా
ఇప్పించని హీనులు

అతికొద్ది మంది భర్తలు
దేవతామూర్తులు
కరుణకు ప్రతిరూపాలు
ప్రేమకు మారుపేర్లు

—'సంధ్య'

వెలువడింది! వెలువడింది! వెలువడింది! వెలువడింది.....

విప్లవవాద చెల్లుతో కొట్టడాలు, వరకట్నం కోసం కిరసనాయిలు చావులు తేకుండా- పురుషాధిక్యత గురించి ఎంతో సున్నితంగా- గుండెలోతుల్ని స్పృశిస్తూ....

యండమూరి వీరేంద్ర నాథ్

వ్రాసిన సస్పెన్స్ థ్రిల్లర్

మంచు పర్వతం

వెల రూ. 25/-

నవసాహితి బుక్ హౌస్
ఏలూరు రోడ్
విజయవాడ-2

అడ్వాన్సు పంపని ఆర్డర్లు పంపబడవు!